www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 7 మే 2023
5
వైఎస్ఆర్

నీట్ అర్హత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కడప

ఎంబిబిఎస్, బిడిఎస్, ఆయూష్ వైద్య విద్యలో ప్రవేశానికి ఆదివారం నిర్వహించనున్నట్లు నీట్ అర్హత పరీక్షకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కో-ఆర్డినేటర్ పి. హరికృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు పరీక్ష కేంద్రాలలో 2185 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎన్‌టిఎ వారిచే నియమితులైన అబ్జర్వర్లు, సిటీ కో-ఆర్డినేటర్ పర్యవేక్షణలో పరీక్ష సాగుతుందన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కడప, బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ ఖాజీపేట, ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశల, అన్నమాచార్య కళాశాలలో పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష ప్రారంభ సమయానికి నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతించేది లేదని తెలిపారు.

'పది'లమే

- రాష్ట్రంలో నాలుగో స్థానంలో కడప
- 15వ స్థానంలో అన్నమయ్య జిల్లా
- కడపలో 79.43 శాతం ఉత్తీర్ణత అన్నమయ్యలో 72.05 శాతం
- పలువురు విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

టెన్త్ ఫలితాల్లో కడప, అన్నమయ్య జిల్లాలు ఆశావహమైన స్థానంలో నిలిచాయి. రాష్ట్రంలో కడప నాలుగు, అన్నమయ్య జిల్లా 15వ స్థానంలో నిలిచాయి. కడప నాలుగో స్థానంలో నిలవడం ఆసక్తిని కలిగిస్తోంది. ఇటీవలి ఇంటర్ ఫలితాల్లో కడప అట్టడుగున నిలిచిన నేపథ్యంలో టెన్త్ ఫలితాల్లో మెరుగైన పనితీరును కనబరచడం ఉపశమనాన్ని కలిగించాయని చెప్పవచ్చు. టెన్త్ ఫలితాల్లోనూ బాలికలదే జోరు కనిపించడం గమనార్హం. ఏదేమైనా టెన్త్ ఫలితాల్లో ఉత్తమ స్థానాల్ని కైవసం చేసుకోవడంతో జిల్లా విద్యాశాఖ అధి కార యంత్రాంగం ప్రశాంతంగా ఊపిరిపీల్చుకుందని చెప్పవచ్చు.

లక్ష్మిచేతన, కడప (596)

లోహిత, కడప (595)

టి. రిషితరెడ్డి, కోడూరు (594)

జ్ఞాపిక పీలేరు (593)

పి. నవ్య, పీలేరు (593)

సాయిప్రియాంక, కడప (592)

టి.వి. మధుశాలిని, రాజంపేట, (592)

హాసిని , రాజంపేట (592)

ధర్మతేజ, కోడూరు (591)

మహ్మద్ తాలిబ్, పీలేరు (591)

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రాయచోటి/యంత్రాంగం

టెన్త్ ఫలితాల్లో కడప, అన్నమయ్య జిల్లాలు ఉత్తమ ఫలితాలను సాధించాయి. కడప జిల్లాలో 79.43 శాతం ఉత్తీర్ణతా శాతంతో రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో నిలిచింది. అన్నమయ్య జిల్లా 72.05 శాతం ఉత్తీర్ణతతో 15వ స్థానంలో నిలిచింది. 2022-23 ఏప్రిల్‌లో నిర్వహించిన టెన్త్ పరీక్షలకు కడప జిల్లాలో 27,097 వేల మంది హాజరయ్యారు. ఇందులో 14,060 మంది బాలురు హాజరు కాగా 10,892 మంది పాసయ్యారు. బాలికలు 13,137 మంది హాజరు కాగా 10,632 మంది ఉత్తీర్ణత సాధి ంచారు. బాలికలు 81.55 శాతం, బాలురు 77.47 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2020లో కరోనా వైరస్ విజృంభణ నేపథ్యంలో టెన్త్ ఫలితాలు అగమ్య గోచరంగా మారిన సంగతి తెలిసిందే. 2021లో ఉమ్మడి కడప జిల్లా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఆరవ స్థానం, 2022లో ఏడవ స్థానంలో నిలిచింది. తాజా ఫలితాల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 79.43 శాతం ఉత్తీర్ణత శాతంతో నాలుగవ స్థానంలో నిలవడం విశేషంగా ఆకర్షిస్తోంది.

జిల్లాలోని 36 మండ లాల పరిధిలోని 589 పాఠశాలలకు చెందిన 27,211 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికితోడు ఓఎస్ ఎస్‌సి కింద 91 మంది పరీక్షలకు హాజర వుతున్నారు. ఈలెక్కన జిల్లా వ్యాప్తంగా 27,097 మంది విద్యా ర్థుల్లో 973 మంది ప్రయి వేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ఇందులో 202 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కేటగిరీలోని బి.కోడూరు మం డలానికి చెందిన గోవిందా యపల్లి జిల్లా పరిషత్ పాఠశాల సున్నా ఫలితాల స్థానంలో నిలి చింది. దీంతో జిల్లాలో మిగిలిన 201 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉతీర్ణత సాధించడం గమనార్హం.

కడప జిల్లాలో ప్రతిభ చూపిన విద్యార్థులు

ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మున్సిపల్ హైస్కూళ్లకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారితో పోటీ పడడం విశేషం. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరం ప్రాంతానికి చెందిన శీలాహరిణి 590 మార్కులు, ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని ఎద్దుల వెంకట సుబ్బమ్మ హైస్కూల్‌కు చెందిన సోమల వెంకట రామశరణ్య 590 మార్కులు సాధించడం గమనార్హం. కడప నగరానికి చెందిన విద్యార్థులు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. కడప పట్టణంలోని వికాస్ హైస్కూల్‌కు చెందిన బాజంత్రి లక్ష్మీచేతన 596 మార్కులు, సాయిబాబా స్కూల్‌కు చెందిన షేక్ రైసా ఫాతిమా 595 మార్కులు, బాలవికాస్‌కు చెందిన వులవపల్లి లోహిత 595 మార్కులు వరుస క్రమంలో నిలిచారు. వీరితోపాటు టాప్ టెన్ స్థానాల్లో కడప, వేంపల్లి, ప్రొద్దుటూరు, ఖాజీపేట బద్వేల్ మండలాలకు చెందిన విద్యార్థులే నిలవడం గమనార్హం.

అన్నమయ్యలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు

రైల్వేకోడూరు : పట్టణంలోని విక్టరీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ నరసింహారెడ్డి, ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. రిషితారెడ్డి 594 మార్కు లతో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు, ధర్మతేజ 591 మార్కులతో రాష్ట్ర స్థాయి ఏడవ ర్యాంకు, వివేక్ 589 మార్కులతో రాష్ట్ర స్థాయి 9వ ర్యాంకు సాధించారు. **పీలేరు:** పది ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన జ్ఞాపిక 593 మార్కులు, రాఫియా అజ్మీ 587 మార్కులు సాధించినట్లు శ్రీ చైతన్య స్కూల్ ఎజిఎం డాక్టర్ ఎన్.శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సుమన్ గౌడ్, అకాడమిక్ డీన్ జానకీరామ్ పేర్కొన్నారు. విఎస్ఎన్ సిద్ధార్థ విద్యా సంస్థల విద్యార్థులు పోతంశెట్టి నవ్యశ్రీ 593 మార్కులు, పి. మొహమ్మద్ తాలీబ్ 591 మార్కులు, ఇ.దివ్య 589 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ వి.మాధవి తెలిపారు. **రాజంపేట అర్బన్ :** రాజు హైస్కూల్‌కు చెందిన ఎస్.హాసిని 592 మార్కులు, మధు శాలిని 592 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారని పాఠశాల సిఇఒ, హెడ్మాస్టర్, అకడమిక్ ఇన్చార్జులు మోహన్‌రెడ్డి, రఘురామరాజు, శేషారెడ్డి, లోయర్ ఇన్‌ఛార్జి హబీబ్ తెలిపారు. రాహిత్య లక్ష్మి 589 మార్కులు, ఎస్.నిషిత సాయి 586 , ఎస్.యశస్విని 584, ఎం.హలేఖ్య 583 కె.ధరణి, ఇ.కోమల్ వర్మ 582 , ఎస్.సాధిక్ 581 మార్కులు సాధించారని తెలిపారు.

రామశరణ్య, ప్రొద్దుటూరు (590)

మునీశ్వరరాజు , రాజంపేట, (590)

హరిణి, ప్రొద్దుటూరు (590)

పి. వివేక్, కోడూరు పీలేరు (589)

దివ్య, పీలేరు, (589)

కెజిబివిల్లోనూ ఉత్తమ ఫలితాలు

జిల్లాలోని 17 కెజిబివి పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధి ంచాయి. ఇంటర్ ఫలితాల్లో సింహాద్రిపురం పాఠశాలల్లో సున్నా ఫలితాలు సాధించిన సంగతి తెలిసిందే. టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం గమనార్హం. ఏదేమైనా జిల్లాలోని కెజిబివి మొదలుకుని గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్, ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు ఉత్తమ ఫలితాలతో రాణించడం గమనార్హం.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

అభివృద్ధి పథంలో ప్రొద్దుటూరు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

ముఖ్యమంత్రి జగన్ పాలనలో ఎమ్మెల్యే నేతృత్వంలో ప్రొద్దుటూరు అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చెందుతోందని భవిష్యత్తులో ఈ పట్టణం నగరపాలక సంస్థ అయ్యే అవకాశం ఉందని పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ప్రొద్దుటూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలను సందర్శన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు అభివృద్ధిపథంలో నడుస్తోందన్నారు. అమృత్‌పథకం కింద రూ.120 కోట్లతో రామేశ్వరం హెడ్‌వాటర్ వర్క్స్ జరుగుతున్నాయన్నారు. 90 శాతం పనులు పూర్తి కావచ్చాయన్నారు. రాబోయే 25 సంవత్సరాలు ప్రొద్దుటూరు ప్రజల దాహార్తిని తీర్చే విధంగా పనులు పూర్తి కావచ్చాయన్నారు. ప్రజలకు ప్రతిరోజు నీటిని సరఫరా చేసేవిధంగా ఉందన్నారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా కూరగాయల మార్కెట్ నిర్మితమవుతోందన్నారు. ఆహ్లాదాన్ని అందించేందుకు పార్కులు చక్కగా తయారవుతున్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజావిశ్వాసాన్ని కోల్పోయారన్నారు. బాలినేని శ్రీనివాసులరెడ్డి విషయం విలేకరులు ప్రస్తావించగా ఇది పత్రికల సృష్టి అన్నారు. తామంతా జగన్‌కు వీరసైనికులమని స్పష్టం తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు

ప్రజాశక్తి- కడప అర్బన్

లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని, లింగ వివక్షతను చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో పిసి పిఎన్‌డిటి డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, జిల్లా స్థాయి కమిటీపై వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిష్పత్తిలో అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహించేవారిపై చట్టపరమైన శిక్షలు అమలు చేయాలన్నారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో, స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు చోటు చేసుకోకుండా తనిఖీలు నిర్వహించి ఏదైనా అవకతవకలకు పాల్పడితే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో డెలివరీ అయిన పిల్లల బర్త్ సర్టిఫికెట్ వారి తల్లిదండ్రులకు త్వరగా అందించేలా చూడాలన్నారు. జిల్లాలో ఆరోగ్యకరమైన లింగ నిష్పత్తిని తీసుకురావాలన్నారు. అలాగే డెకాయ్ ఆపరేషన్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. బాల్య వివాహాల నివారణకు చర్యలు తీసుకో వాలన్నారు. పిసి పిఎన్‌డిటి యాక్ట్‌పై విద్యాశాఖ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వామ్యులై పనిచేయాలని ఆయన వారికి సూచించారు. సమావేశంలో డిఎంహెచ్ఒ నాగరాజు, అడిషనల్ డిఎంహెచ్ఒ ఉమా మహేశ్వర్, ఐసిడిఎస్ పీడీ రాణి, డిఎస్‌పి షరీఫ్, దిశ సిఐ వినయ్ కుమార్ రెడ్డి, విద్యా శాఖ అధికారి దేవరాజ్, రిమ్స్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు ప్రతినిధులు పాల్గొన్నారు.

కోటి ఉద్యోగాల హామీని విస్మరించిన బిజెపి

ప్రజాశక్తి-బద్వేల్

ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని బిజెపి తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించిందని, తన ఎనిమిదేళ్ల పాలనలో రెండు కోట్ల ఉద్యోగులు ఊడి పోయాయని డివైఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు జి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బిసి హాస్టల్‌లో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఆధ్వర్యంలో శాస్త్రీయ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమాన్ని చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడారు. 2014, 2019లో జరిగిన దేశ సార్వత్రిక ఎన్నికల ముందు బిజెపి. నరేంద్ర మోడీ ప్రతి ఏడు కొత్తగా కోటి ఉద్యోగాలు దేశంలో సృష్టించి ఇస్తామని దేశ యువతకు హామీ ఇచ్చి మాట తప్పారని వాపోయారు. దేశంలో 2019లో జరిగిన పుల్వామా సైనికులపై టెర్రరిస్టుల దాడి సందర్భంగా కేంద్ర ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్, హోమ్ డిపా ర్ట్‌మెంట్, నరేంద్రమోడీ నిర్లక్ష్యం వల్లే 40 మంది వీర సైనికులను పోగొట్టుకోవాల్సి వచ్చిందని చెప్పారు. జమ్మూ కాశ్మీర్ చివరి గవర్నర్, బిజెపి నాయకులు సత్యపాల్ మాలిక్ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం మోడీ సమాధానం చెప్పలేకున్నారని తెలిపారు. దేశంలోని రేజ్లర్ల ఆందోళనలకు కేంద్ర ప్రభుత్వం స్పందించి అందుకు కారణమైన బిజెపి ఎంపీ భూషణ్ శరన్‌సింగ్‌పై విచారణకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ప్రతిపక్షం లేని నియంతృత్వ ప్రభుత్వాన్ని బిజెపి కోరుకుంటున్నదని, ఇది భారత రాజ్యాంగానికి భిన్నమైన వైఖరిని తెలిపారు. 2024 దేశ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తేనే రాజ్యాంగం బతుకుతుందని చెప్పారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు వి. అన్వేష్, కె. శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శివకుమార్, బద్వేల్ పట్టణ డివైఎఫ్ఐ మహిళా కన్వీనర్ గురుదేవి, కో- కన్వీనర్ నాగేశ్వరి, చల్ల నాగలక్ష్మి, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, నాయకులు గంగనపల్లి నాగార్జున , ఎస్ ప్రవీణ్ కుమార్, జీవీ రమణారెడ్డి, బాల యేసు, ఇమ్మానియేలు, మల్లికార్జున, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, రాజు, జిల్లా వ్యాప్తంగా వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో శనివారం నుంచి కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ విభాగ విద్యార్థులకు 6వ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. స్కూల్ ఆఫ్ ప్లానింగ్‌లోని డిజిటల్ టెక్నిక్స్ డిజైన్ అండ్ ప్లానింగ్, ఇంటీరియర్ డిజైన్ కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ లోని యానిమేషన్, ఫొటోగ్రఫీ, పెయింటింగ్, అప్లైడ్ ఆర్ట్ విభాగాలకు పరీక్షలు నిర్వహించారు. విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య బానోతు అంజనేయ ప్రసాద్ మార్గదర్శనంలో పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య ఇసి సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

పోరుమామిళ్ల : పట్టణంలోని గ్రంథాలయంలో ఈ నెల 8 నుంచి ప్రారంభం కానున్న సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి పి.ఆఫ్రిది, జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గ్రంథాలయంలో పాఠకులకు సమ్మర్ క్యాంప్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 16 వరకు సమ్మర్‌క్యాంపు ఉంటుందని తెలిపారు. విద్యార్థుల కోసం మహానుభావుల జీవితచరిత్రలు, కథల పుస్తకాలు, స్పోకెన్ ఇంగ్లీష్, పాటలు, డ్రాయింగ్, చెస్ తదితర అంశాలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులు వేసవి సెలవులలో గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానవంతులు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు మహమ్మద్ రఫీ, చెన్నారెడ్డి, పాఠకులు ఖదీర్, రంగనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

కడప అర్బన్ : కడప నగరం కోపరేటివ్ కాలనీ అమీర్ బాబు నివాసంలో శనివారం టిడిపి బిసి నాయకులు కత్తి రవీంద్ర ఆధ్వర్యంలో సుమారు 20 మంది టిడిపిలో చేరారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సానుపు రెడ్డి శివకొండ రెడ్డి, న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి, కొండా సుబ్బయ్య, జనార్దన్ రెడ్డి, బండి జయశంకర్, బుర్ర రెడ్డయ్య యాదవ్, నాదెండ్ల దస్తగిరి, 22 డివిజన్ శ్రీనివాసులు, మేకల వెంకటేష్ యాదవ్, రమేష్ బాబు, కె. వెంకటరమణ, జి.హరినాథ్ రెడ్డి, వెంకటప్రసాద్, సి, సుబ్బరాయుడు, ఎస్. సమీర్, బి.భరత్, ఎం. అనిల్, కె. రాజశేఖర్, పి.నిత్య, జి.దేవేంద్ర, శేఖర్, పి.ప్రసాద్, జి. హరీష్, నాగార్జున, ఆర్.నాగరాజు, ఇమాంబి పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో అమీర్‌బాబు

సుప్రీం కోర్టు తీర్పు ప్రాముఖ్యతపై అవగాహన

ప్రజాశక్తి - కడప

'సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా తీర్పు' ప్రాముఖ్యతపై శనివారం హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ భవనంలో భవన్‌లో శనివారం కడప బార్ అసోసియేషన్ సభ్యులకు, లా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస ఆంజనేయ మూర్తి, మొదటి అదనపు జిల్లా జడ్జి సిఎన్ మూర్తి పాల్గొని సుప్రీంకోర్టుతీర్పు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి గీతా, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్ కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రసూన, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి, బార్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, లా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి

నేటి నుంచి సమ్మర్ క్రికెట్ క్యాంప్

కడప : స్థానిక మున్సిపల్ గ్రౌండ్స్ ప్రాంగణంలో ఆదివారం నుంచి క్రికెట్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభమవుతుందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్, డిసిఒఎస్ కాజా మైనుద్దీన్ తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం, పాస్‌పోర్టుసైజ్ ఫొటో హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 84529 52984, 96188 83665లలో సంప్రదించాలన్నారు.

కాంస్టాంటైన్ సేవలు మరువలేనివి

పోరుమామిళ్ల టౌన్: దళిత బహుజన మైనార్టీల కోసం అహర్నిశలు పాటుపడిన సంఘ సేవకుడు ఎల్. డి. కాంస్టాంటైన్ అని దళిత నాయకులు అన్నారు. శనివారం పోరుమామిళ్ల అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ బద్వేల్ తాలూకాలో ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి వారి సమస్యను తీర్చిన వ్యక్తి అని తెలిపారు. అయన వర్ధంతి పోరుమామిళ్లలో నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు రామసుబ్బయ్య, పౌల్,అల్లురయ్య, యేసురత్నం, ఓ. ప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి-కడప అర్బన్

రాబోవు విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని డిఇఒ రాఘవరెడ్డి, ఎస్ఎస్ఎ పిఒ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, సిఆర్‌పిలు, మండల స్టోరేజీ పాయింట్ల ప్రధానోపాధ్యాయులతో సిఎంఒ మిట్టా కేశవ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక కోసం ప్రత్యేకంగా జిల్లా, మండల, పాఠశాల స్థాయిలలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. విద్యా కానుక పంపిణీలో సాంకేతిక అంశాలు, ఇతరత్రా అంశాలను ఎప్పటికప్పుడూ జిల్లా కేంద్రానికి అందించేందుకు మండల స్థాయి యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కోరారు.

అవినీతి, అక్రమాలు ప్రశ్నిస్తున్నందుకే కేసులు

ప్రజాశక్తి - కడప అర్బన్

వైసిపి నాయకుల అవినీతి, అక్రమాలపై ప్రశ్నించే టిడిపి నాయకులపైన అక్రమ కేసులు పెట్టి హింసించడం ప్రభుత్వానికి పాలనలో బాగమైనట్టుందని తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ అన్నారు. శనివారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం చక్రయపేట మండలం సురభిలో ఆరు రోజుల కిందట తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేసి హింసించి, జైలుకు పంపడం దుర్మార్గమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మీద అధికారం అడ్డు పెట్టుకుని వైసిపి నాయకులు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. దీనిని ఖండిస్తున్నామని చెప్పారు. సమావేశంలో తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్, యాదవ సాధికారత సమితి జిల్లా అధ్యక్షుడు సుబ్బారాయుడు, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్డెయ్య, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు రహిమాన్, నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ లతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి గంగాధర్ ,తెదేపా నేతలు రామకృష్ణ నాయుడు, రమేష్ బాబు, రేపల్లె సుబ్బారాయుడు, బక్కయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివరామ్

జీలుగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-చెన్నూరు

స్థానిక రైతు భరోసా కేంద్రంలో జీలుగ విత్తనాలను ఎంపిపి చీర్లసురేష్‌యాదవ్, వ్యవసాయ సలహాదారు బోర్డు చైర్మన్ ఎర్రసాని మోహన్‌రెడ్డి శనివారం రైతులకు పంపిణీ చేశారు. మండలానికి 183 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు పంపిణీ చేసేందుకు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 50 క్వింటాళ్లు, చెన్నూరులో 32, ఉప్పరపల్లి 20, గుర్రంపాడు 50, కనపర్తిలో 6, శివాల్‌పల్లె 5, బయనపల్లెలో 20 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కిలో జీలుగ పూర్తి ధర రూ.79 అన్నారు. ఒక్కో రైతులకు విస్తీర్ణాన్ని బట్టి ఎకరాకు పది కిలోల చొప్పున గరిష్టంగా 50 కిలోలు అందజేస్తామన్నారు. అవసరమైన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఫోన్, ఆధార్ నంబర్‌తో రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డి చరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న మోహన్‌రెడ్డి, అధికారులు

సమస్యల పరిష్కారానికే గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - వల్లూరు

ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ఉద్దేశమని కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పి. రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని లింగాయపల్లి, అంబవరం గ్రామంలో మండల అధికారులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పింఛను, అమ్మ ఒడి, రైతు భరోసా, గృహాలు వంటి పథకాలు అందుతున్నాయా లేవా అని ప్రజల్లో మమేకమై ప్రతి ఒక్కరి సమస్యలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ అమరేశ్వరి, ఇన్‌ఛార్జి ఎపిఎం శైలజ, పంచాయతీరాజ్ ఎఇ పవన్, వైసిపి మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్‌పిటిసి వెంకటసుబ్బయ్య, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి

కంప చెట్లు తొలగింపు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న మసీద్ వీధిలో ప్రబల రాక పోకలకు అడ్డుగా ఉన్న కంపచెట్లను తొలగించినట్లు జమ్మలమడుగు నగర పంచాయతీ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం 'ప్రజాశక్తి' దినపత్రికలో 'కంప చెట్లను తొలగించరూ..!' అనే శీర్షిక కథనం వెలువడింది. ఇందుకు మున్సిపల్ అధికారులు స్పందించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కంపచెట్లను తొలగిస్తున్న మున్సిపల్ కార్మికులు

అవినీతి, అక్రమాలు ప్రశ్నిస్తున్నందుకే కేసులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైసిపి నాయకుల అవినీతి, అక్రమాలపై ప్రశ్నించే టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టి హింసించడం ప్రభుత్వానికి పాలనలో భాగంగా మారిందని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు అన్నారు. స్థానిక టిడిపి పట్టణాధ్యక్షుని కార్యాలయంలో శనివారం తెలుగు యువత జిల్లా కార్యదర్శి పల్లె రామమోహన్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం సురభి గ్రామంలో ఆరు రోజుల క్రితం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి విజయకుమార్‌రెడ్డిని అరెస్టు చేసి నాలుగు రోజులు హింసించి వేధించి జైలుకు పంపడం దుర్మార్గమన్నారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మీద అధికారం అడ్డు పెట్టుకొని వైసిపి నాయకులు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని, దీన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ పూర్తిగా ఖండిస్తోందన్నారు.

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

ప్రజాశక్తి - చాపాడు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు అప్డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో సచివాలయ జిఎంఎస్‌లతో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 2113 మంది 0 నుండి 5 సంవత్సరాల్లోపు పిల్లలు ఉండగా వీరిలో 1269 మంది మాత్రమే ఆధార్‌కు ఎన్‌రోల్ చేయించుకున్నారన్నారు. మిగిలిన వారిని గుర్తించి ఆధార్ చేయించాలన్నారు. పుట్టిన బిడ్డకు వెంటనే ఆధార్ నమోదు చేయించాలన్నారు. అన్ని వయసుల వారు కూడా ఆధార్ అప్డేషన్ తప్పక చేయించుకోవాలని ఆయన సూచించారు.

మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని ఎత్తువారి కాలనీలో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీరు ప్రవాహానికి ఆటంకం మారింది. వ్యర్థాలను తొలగించినట్లు జమ్మలమడుగు నగర పంచాయతీ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. ఎత్తువారికాలనీలో శనివారం మురుగునీరు ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్న ప్రాంతాన్ని గుర్తించి వాటిని తొలగించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా మాట్లాడుతూ అధిక వర్షాలతో వర్షపు నీరు, మురుగు నీరు ప్రవాహానికి వ్యర్థాలు కాలువల్లో నిలిచిపోయాయన్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు యుద్ధప్రాతిపదికన ఆ ప్రాంతాన్ని గుర్తించి వ్యర్థాలను తొలగించామన్నారు. ఇంటిలో ఉన్న వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయడం వల్ల ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

డ్రోన్ పరికరాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ముద్దనూరు

డ్రోన్ పరికరాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ స్థానిక సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య సిబ్బందికి సూచించారు. స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో శనివారం ఎడిఎ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ డ్రోన్ ద్వారా వ్యవసాయం సాగు చేసేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎఒ మాట్లాడుతూ ఖరీఫ్ పొలంబడి కార్యక్రమానికి సంబంధించి మండలానికి కేటాయించిన ప్రకారం పత్తి పంటలో 4 పొలంబడులు, వేరుశనగ పంటలో 2 పొలంబడులు నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. రైతు భరోసా మాస పత్రిక పుస్తకాలను అందజేసినట్లు చెప్పారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఆకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శనివారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతుల బాధలు చూడకుండా తాడేపల్లి నివాసంలో ఉంటూ బయటకు కాలు పెట్టే పరిస్థితిలో లేరన్నారు. కనీసం ఏరియల్ సర్వే చేసి అయినా రైతుల కన్నీళ్లు తుడుస్తాడనుకుంటే తాడేపల్లి ప్యాలెస్ నుంచి కదలడం లేదన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి రైతులంటే మహా ప్రాణమని, వారి కోసం ఏమైనా చేసేవారన్నారు. రైతుల కష్టసుఖాలు తెలుసుకోలేని వానివి ముఖ్యమంత్రిగా పనికిరావన్నారు. పోలవరం రాజశేఖర్‌రెడ్డి కలలుగన్న మానస పుత్రికని, దానిపై ముఖ్యమంత్రి ఊసే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టును 75 శాతం పూర్తి చేసిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో రైతులు పూర్తిగా నష్టపోయారని విమర్శించారు. ఇప్పటికైనా రైతుల కష్టాలను గుర్తించి వారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, చౌడం వెంకట కొండయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - వల్లూరు

కడప–తాడిపత్రి జాతీయ రహదారి కమలాపురం వంతెన వద్ద ద్విచక్ర వాహనంలో వెళుతున్న మహిళ ప్రమాదవశాత్తూ జారి కింద పడడంతో వెనుక వస్తున్న లారీ ఆమెపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మునగపాటి చెన్నమ్మ (46) అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు అందించిన వివరాల మేరకు.. మృతురాలి దుగ్గాయపల్లె గ్రామం. ఆమె కమలాపురం బ్యాంక్‌లో పని నిమిత్తం అల్లుడు బైక్‌లో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. సంఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించి, కేసు దర్యాప్తు చేస్తామన్నారు.

మృతి చెందిన చెన్నమ్మ

కార్లు ఢీ : పలువురికి గాయాలు

ప్రజాశక్తి - దువ్వూరు

జాతీయ రహదారిపై హైదరాబాదు నుండి కడప వైపు వెళుతున్న నాలుగు కార్లు శనివారం దువ్వూరు సమీపంలోకి రాగానే యూటర్న్ తీసుకుంటుండగా ఒకదానికి ఒకటి వెనక భాగంలో ఢీకొన్నాయి. అందులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి.

'పది'లో విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

'శ్రీ చైతన్య'విజయకేతనం

ప్రజాశక్తి - కడప

2022 – 23 విద్యా సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎనిమిది మంది విద్యార్థులకు గాను ఒక్క శ్రీ చైతన్య నుంచి ముగ్గురు విద్యార్థులు 597 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. కడప జోన్ నుంచి టాప్ మార్క్ 595, 590 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 17 మంది, 580 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 140 మంది, సబ్జెక్టుల వారీగా నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థులు మొత్తం 211 మంది సాధించాయని చెప్పారు. ఏడు బ్రాంచులు వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించాయని జోన్ ఎజిఎం రమణయ్య తెలిపారు. ఇంతటి అనితర సాధ్యమైన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎస్. రావు అభినందనలు తెలియజేశారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఎజిఎం

'శ్రీ వెంగమాంబ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 589/600, 588/600, 586/600, 584/600 మార్కులతో విజయకేతనం ఎగురవేశారని పాఠశాల డైరెక్టర్ గుర్రం పుల్లప నాయుడు పేర్కొన్నారు. నలుగురు విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల యాజమాన్యం అభినందించారు. వారికి స్వీట్స్ పంచారు. నలుగురు విద్యార్థుల తల్లిదండ్రులు ఒకరు మెకానిక్, ఇంకొకరు వ్యవసాయం, మిగిలిన వారు చిరు వ్యాపారాలతో వారి వారి పిల్లలను కష్టపడి చదివించుకుని వారిని విజేతలుగా నిలిపారని కొనియాడారు. ఎ 11 మందికి 550, 42 మందికి 500 పైగా మార్కులు సాధించారు అని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ నాగలింగేశ్వర్‌రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

'సెయింట్ ఆంటోనీ' విజయదుందుభి

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వంద 99.9 శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించారని కరస్పాం డెంట్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థులు విజయం సాధించడంతో శనివారం వారిని అభినందించారు. రామాపురం గ్రామానికి చెందిన సల్మా అనే విద్యార్థి 580 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం నిలిచిందన్నారు. కరణం వారిపల్లెకు చెందని అశ్రిత 577, మిద్దెల గ్రామానికి చెందిన స్పందన 575 మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారన్నారు. ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి, ఉపాధ్యాయులు, నాయబ్, మహబూబ్ బాషా, హబీబ్‌బాష, రాజు, బాలరాజు, రాజారత్నం, రోశయ్య, శ్రీనివాసులు, రమణాచారి, సాగర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వికాస్' విజయభేరి

ప్రజాశక్తి - కడప

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వికాస్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని బి.లక్ష్మీ చేతన 600 మార్కులు గాను 596 మార్కులు సాధించి జిల్లాలో మొదటి, రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. మరో విద్యార్థిని ఇ. కావ్య 600 మార్కులు గాను 588 మార్కులు సాధించి జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. ఎస్ అంజుమ్ ఫైజాన్ 600 మార్కులకు గాను 584 సాధించి జిల్లాలో మూడవ స్థానంలో నిలిచినట్లు వికాస్‌హై స్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో వికాస్ హై స్కూల్ విద్యార్థులు 55 మందికి 55 మంది పరీక్షలో ఉత్తీర్ణత సాధించి వందశాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 మార్కులు సాధించిన విద్యా సంస్థ వికాస్ హై స్కూల్ అని తెలిపారు. ఇటువంటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి అత్యుత్తమ ఫలితాలు తమ స్కూలు విద్యార్థులు సాధించేందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన బి, లక్ష్మీ చేతనను స్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ చేతన తల్లిదండ్రులను స్కూల్ ఇన్చార్జ్ స్వర్ణలత సన్మానించారు.

బి. లక్ష్మి చేతనకు జ్ఞాపికను అందజేస్తున్న స్కూల్ కరస్పాండెంట్

పీస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ఎస్‌బిఐ కాలనీలో ఉన్న పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ హైస్కూల్ విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించారని పీస్ స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్ తెలిపారు. సి.సాలేహ ఖానం స్కూల్ ఫస్ట్ వచ్చారని పేర్కొన్నారు. విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో తమ స్కూల్ విద్యార్థులందరూ ఉన్నత మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మికంతో పాటు, కరాటేలో ప్రతిభ చాటిన సి.సాలేహ ఖానం స్కూల్ ఫస్ట్ రావడం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువచ్చారని చెప్పారు. విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థిని, తండ్రిని అభినందిస్తున్న గౌస్ పీర్

'మదర్ ఇండియా' విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి- కడప సిటీ

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మదర్ ఇండియా ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. పి. మీనాక్షి 585, ఎస్. ఆషిఫా 576, ఎస్. సంజయ్ 574, మనోజ్ 570 మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ రామగంగిరెడ్డి పేర్కొన్నారు. పరీక్షకు 31 మంది హాజరయ్యారని, వారిలో 550 మార్కులు ఏడుగురు, 500పైగా 12 మంది విద్యార్థులు సాధించారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శివకంచి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కోలుములపల్లెలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి గజ్జల వెంకట సుష్మకుమారి 553 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని ఎంఇఒ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలుములపల్లె హై స్కూల్ విద్యార్థులు 24మంది పరీక్షలు రాయగా ఇందులో 19 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. వారిలో గజ్జల వెంకట సుష్మకుమారి గణితంలో వందకు వంద సాధించిందని తెలిపారు ఈమె తల్లిదండ్రులు రమణారెడ్డి, భాగ్యలక్ష్మి దేవి వ్యవసాయ కూలీ పనులు చేస్తున్నారన్నారు. విష్ణు విద్యా మందిర్ విద్యార్థి కృష్ణ రిషిత్ 582 మార్కులు సాధించడంతో వారి తల్లిదండ్రులు ఆదినారాయణ, సూర్యప్రభ ఆనందం వ్యక్తం చేశారు.

సాయిబాబా స్కూల్ అద్భుత ఫలితాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవతరగతి పరీక్ష ఫలితాల్లో సాయిబాబా హై స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధి ంచారు. 550కి పైగా మార్కులు 31 మంది, 500కిపైగా మార్కులు 67 మంది సాధించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.వి.రామచంద్రారెడ్డి, డైరెక్టర్ ఎం.వి.సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అధ్యాపకులు, తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపారు. ఎస్.ఫాతిమా 595/600, పి.వర్షిత 590, కె.నాగ గౌతమి 586, ఆర్.అవినాష్‌రెడ్డి, 585, బి.శృతి 584, కె.శక్తీశ్వరరెడ్డి 582, కె.చరిత రెడ్డి 582, వి.రేవతి 582, ఎస్.మనజ 580, ఎన్.దేవనాథ్‌రెడ్డి 579, కె.కార్తిక్ రెడ్డి 579 మార్కులు సాధించారని చెప్పారు.

శ్రీ షిరిడి సాయి హైస్కూల్ విజయభేరి

ప్రజాశక్తి - దువ్వూరు

స్థానిక శ్రీ షిరిడి సాయి హైస్కూల్ విద్యార్థి గోపిరెడ్డి శ్రావ్య 590 మార్కులు సాధించారని ఆ పాఠశాల చైర్మన్ నరసింహులు తెలిపారు. అలాగే మండల పరిధిలో ఉన్న శ్రీ గురు శంకరాచార్య హైస్కూల్‌లో మూలే ఏక్తారెడ్డి 589 మార్కులు సాధించారని కరస్పాండెంట్ మూలే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మాచనపల్లె ప్రభుత్వ హైస్కూల్‌లో గణేష్ 580 మార్కులు, జెర్రీ హరికృష్ణ 577 మార్కులు సాధించారు. ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా తమ విద్యార్థులు 580 మార్కులు సాధించారని హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 34 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

పది ఫలితాల్లో 'విజేత'

ఖాజీపేట : ఇటీవల నిర్వహించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలు శనివారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో స్థానిక విజేత పాఠశాల నియోజకవర్గం స్థాయిలో ప్రథమ స్థానం పొందినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ వెంకటరమణ తెలిపారు. పది పరీక్షలకు 19 మంది హాజరవగా పది మంది విద్యార్థులు 550 మార్కులకు పైబడి సాధించారన్నారు. విద్యార్థి సాయి శ్రీధన్‌రెడ్డి 600 మార్కులుకుగాను 593 మార్కులు సాధించి ప్రథమంగా నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థిని రుహియా ఆల్మోస్ 600కు 587 మార్కులు సాధించగా, హసీక్ 584 మార్కులు, ధర్మతేజ 582 మార్కులు, నాగ భవ్యశ్రీ 581 మార్కులు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

పదిలో 67 శాతం ఉత్తీర్ణత

ముద్దనూరు : ప్రభుత్వం విడుదల చేసిన పది పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు 67.26 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు శనివారం ఎంఇఒ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన 333 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 224 మంది ఉత్తీర్ణత సాధించారు. థెరిస్సా డీలీమా ప్రైవేట్ పాఠశాలకు చెందిన వై.హర్షిత బ్రైటీ 573 మార్కులు సాధించి మండలంలో మొదటిస్థానంలో నిలిచింది. మహర్షి ప్రైవేట్ పాఠశాలకు చెందిన బి.హర్షిత 569 మార్కుతో రెండవ స్థానంలో నిలిచింది. స్థానిక బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.వైష్ణవి 565 మార్కులు సాధించి మూడవ స్థానంలో, వి.హేమశ్రీ 522 మార్కులతో నాలుగవస్థానం సాధించగా సాధించారు. ఐదవ స్థానంలో హెచ్.సౌభాగ్యలక్ష్మి 513 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు సుధారాణి తెలిపారు. 46 మందికిగానూ 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో 70.65 శాతం ఉత్తీర్ణత

చాపాడు: శనివారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 259 మంది విద్యార్థులకుగాను 183 మంది ఉత్తీర్ణత సాధించి 70.65 శాతంగా నిలిచారని ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. లక్ష్మీపేట హైస్కూల్ విద్యార్థి జి.ఈశ్వర్ 528 మార్కులతో మొదటి స్థానం, చియ్యపాడు హైస్కూల్‌కు చెందిన ధశరథరామిరెడ్డి 520 మార్కులతో రెండవ స్థానం, చాపాడు హైస్కూల్‌కు చెందిన నవీన్‌కుమార్ 515 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారన్నారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో మౌనిక 513 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. పాఠశాలలో 36 మంది విద్యార్థులకుగాను 30 మంది ఉత్తీర్ణత సాధించి 83శాతంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అయ్యవారిపల్లెలో 75శాతం, లక్ష్మీపేటలో 67.5శాతం, చాపాడులో 66శాతం, నరహరిపురం హైస్కూల్లో 63శాతం, అన్నవరం హైస్కూల్లో 68శాతం, చిన్న గురువలూరులో 66శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ వివరించారు.

ఉర్దూ పాఠశాలలో 95 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - వేంపల్లె

పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ఉర్దూ జిల్లా పరిషత్ పాఠశాలలో 95.45 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖాజా పర్వీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాల్లో తహషీన్ అనే విద్యార్థి 568 మార్కులు సాధించి పాఠశాల ఫస్ట్ వచ్చిందన్నారు. పదవ తరగతి పరీక్షలకు 88 మంది హాజరుకాగా 84 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. మొదటి డివిజన్‌లో 71 మంది రాగా, ద్వితీయ డివిజన్‌లో 9 మంది, తృతీయ డివిజన్‌లో 4 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు చెప్పారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినందుకు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు

జమ్మలమడుగు రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదో తరగతి విద్యార్థులకు అత్యధిక మార్కులు వచ్చాయని ఎంఇఒ కృష్ణఫర్ తెలిపారు. శనివారం ఫలితాల అనంతరం ఆయన మాట్లాడుతూ పతంగే రామన్న రావు ప్రభుత్వ పాఠశాలలో ఎల్. వరుణ్‌బాబు 583, బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బి.జ్యోష్ణకు 582, గౌరీదీపకు 581, జ్యోతిరావు పూలే పాఠశాలలో మనోజ్‌కుమార్‌రెడ్డికి 579 మార్కులు వచ్చాయన్నారు. వీరికి ఆయన అభినందనలు తెలిపారు.

71.50 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 842 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా.. వీరిలో 71.50 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ సుబ్బారావు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర హైస్కూల్, జువారి డిఎవి పాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించగా, అత్యల్పంగా నేతాజీ హైస్కూల్ 33 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. చిలమకూరులోని వివేకానంద హైస్కూల్‌కు చెందిన అర్షిత రెడ్డి 582 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలువగా, ఆర్టీపిపిలోని డిఎవి స్కూల్‌కు చెందిన పూజిత 581 మార్కులతో రెండవ స్థానంలో, జువారి డిఎవి స్కూల్‌కు చెందిన అఫ్రీన్ 580 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు. మండలంలో 540 మార్కులకు మించి 57 మంది విద్యార్థులకు రావడం హర్షణీయమని తెలిపారు.

అవసరమైన చోట సిసి రోడ్లు, భూగర్భ డ్రెయినేజీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన ప్రతిచోట సిసి రోడ్లు, భూగర్భ డ్రెయినేజీ పనులు ఏర్పాటు చేయాలని పురపాలక వైస్ చైర్మన్ వైయస్ మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజినీర్లు, సచివాలయం అమెనిటి సెక్రెటరీలతో కలిసి మునిసిపాలిటీ పరిధిలోని గ్రామాలలో చేపట్టిన భూగర్భ డ్రెయినే, మంచినీటి సరఫరా పైప్‌లైన్ పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.60 కోట్లకుగాను చేపట్టబోయే పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయా లని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ నరసింహరెడ్డి, అధికారులు ఉన్నారు.

ప్రతి సోమవారం పొలతలకు బస్సు సౌకర్యం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు నుండి ప్రతి సోమవారం పొలతలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని జమ్మలమడుగు ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ పెద్దిరాజు తెలిపారు. స్థానిక బస్టాండ్‌లోని తన కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీఎస్‌ఆర్టీసీ జమ్మలమడుగు డిపో వారు ప్రతి సోమవారం జమ్మలమడుగు నండి పోలతలకు బస్సు ఏర్పాటు చేశామన్నారు. బస్సు ప్రతి సోమవారం ఉదయం 6.00 గంటలకు జమ్మలమడుగులో బయలుదేరి 10.00 గంటలకు పోలతలకు చేరుతుందన్నారు. పోలతల నుండి మధ్యాహ్నము 3 గంటలకు బయలుదేరి సాయంత్రం 7 గంటలకు జమ్మలమడుగుకు వస్తుందన్నారు. జమ్మలమడుగు–పొలతలకు రూ.195, జమ్మలమడుగు–పోలతల రానుపోను రూ.380 అని తెలిపారు. జమ్మలమడుగు పట్టణం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్‌లో పలు కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు దళితవాడకు చెందిన 15 కుటుంబాలు శనివారం వేంపల్లెలోని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారందరికీ పార్టీ కండువా కప్పి తులసిరెడ్డి ఆహ్వానం పలికారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ దళితులమైన తమను ఇందిరమ్మ గుర్తించి ఇళ్ళ స్థలాలు, భూములు ఇచ్చి సమాజంలో తమకు గుర్తింపు తెచ్చిందన్నారు. రాబోయే కాలంలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా చైర్మన్ కె.జానకి రామకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబయ్య, ఎర్రగుంట్ల మండల అధ్యక్షుడు జయరామిరెడ్డి, మిద్దె గోపాల్, మిద్దె వెంకటరమణ, మిద్దె రమేష్ పాల్గొన్నారు.

నిధుల కొరత ఉందనడం సరికాదు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

అధ్వానంగా ఉన్న ఆర్‌టిపిపి–ప్రొద్దుటూరు వయా రామేశ్వరం రోడ్డును శాశ్వత పద్ధతిలో యుద్ధ ప్రాతిపదికన బాగు చేయాలని కోరుతూ ఆర్‌టిపిపిలోని 16 ఇంజనీర్, ఉద్యోగ, కుల సంఘాల నాయకులు సంయుక్తముగా శనివారం సిఇ మురళీకృష్ణకు వినతిపత్రమిచ్చారు. రోడ్ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనకు సైతం వెనుకాడమని నాయకులు స్పష్టం చేశారు. ఉద్యోగుల కనీస అవసరమైన దారి విషయంలో కూడా నిధుల కొరత కారణం చూపడం సరికాదన్నారు. చీఫ్ ఇంజనీర్ కలిసిన వారిలో యూనియన్ నాయకులు భానుమాధవ్, రామాంజనేయరెడ్డి, వెన్నపూస సుబ్బిరెడ్డి, మహేశ్వరరెడ్డి, మధు, రమణయ్య, జగదీష్‌రెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, సిద్ధార్థ, మున్నెన్న, శివయ్య, శ్రీనివాసులు, కాజా, రామకృష్ణారెడ్డి, చిన్నరెడ్డి ఉన్నారు.

ఎంపీకి స్వాగతం పలికిన తిరుపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - దువ్వూరు

కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి హైదరాబాద్‌కు వెళుతున్న సందర్భంగా ఎపి రాష్ట్ర వ్యవసాయ ప్రభుత్వ సలహాదారులు తిరుపాల్‌రెడ్డి శనివారం పుల్లారెడ్డిపేటలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించారు. ఎంపీ మరింత గౌరవం, అభిమానం, ఆప్యాయతలతో తిరుపేల్‌రెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

నిధులను వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ఉద్యాన శాఖకు చెందిన ప్యాక్ హౌస్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శనివారం చింతలమడుగుపల్లె పంట పొలాల్లో ఉన్న ప్యాక్ హౌస్‌లను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల తోటలకు ఇవి చాలా ఉపయోగమని చెప్పారు. పెండింగ్ బిల్లులు రైతులకు వెంటనే చెల్లించాలని తులసిరెడ్డి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్, ఉత్తన్న, రామకృష్ణ, శివ, రైతులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైఎస్ ఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి జూన్ 11 వరకు వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహించనున్నారు. ఆ మేరకు శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ లింగాల ఉషారాణి ఆధ్వర్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాలు విజయవంతం కావాలని కోరారు. మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే రాచమల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థ నిర్వహిస్తున్న ఈ శిబిరాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు లింగాల రామలింగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దిన్, స్థానిక శాఖ గ్రంథాలయ అధికారి తిరుపతమ్మ, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎంపీ

జమ్మలమడుగు : జమ్మలమడుగు ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో ఈనెల 8నుంచి నుండి జూన్ 11 వరకు వేసవి శిక్షణ కార్యక్రమాలు (సమ్మర్ క్యాంపు) నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి జింకా చంద్రశేఖర్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో పిల్లలకు కథలు చదవడం, చదివి వినిపించడం, పద్య పఠనం, చిత్రలేఖనం, క్యారమ్స్ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఎండలకు పిల్లలు బయట తిరగకుండా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రంథాలయం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు.

చాపాడు : శాఖ గ్రంథాలయంలో ఈనెల 8 నుండి జూన్ 11 వరకు వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంథాలయ అధికారి జె శివశంకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు ఉచితంగా పుస్తక పఠనం, కథలు చెప్పడం, పద్య పఠనం, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, సంగీతం, భక్తి పాటలు, అన్నమయ్య కీర్తనలు నేర్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: KADAPA

E.P.No. 389/2022

O.S.No. 888/2021

M.Madhusudhan Reddy, S/o Jayarami Reddy, aged about 68 years, Hindu, Business Resident of D.No.42/129-3, N.G.O.Colony, Kadapa City and District. **...Petitioner/ D.Hr**

Vs

G.Suhasini, W/o Tirumal Kumar, aged about 34 years, Hindu, Business, resident of D.No.38/168-1-2, Madras Road, Chinna Chowk, Kadap City and District. **...Respondent/J.Dr.**

NOTICE TO RESPONDENT / JDR

పై దావాలోని పిటీషనర్ E.P. షెడ్యూల్ దాఖలా ఆస్తిని జప్తు చేసి పై కోర్టులో వేలం వేయమని మీ పైన పై E.P. దాఖలు చేసి ఉన్నారు. సదరు E.P.లో మీ హాజరు నిమిత్తమై వాయిదా 13-06-2023న ఉన్నది. కావున మీరు 13.06. 2023న ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో స్వయముగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of Court//

P.RAJENDRA PRASAD

Advocate, KADAPA.